## 10

## మూల వాక్యము: 1 కొరింథీయులకు 5:7, 8

# ఎవరికి భుజించే హక్కు ఉంది?

లూకా ప్రకారము, శిష్యులు రొట్టె విరుచుటకు కూడిరి (అపొస్తలుల కార్యములు 20:7; KJV). శిష్యులు ఎవరు? వారు యేసు అనుచరులు, వారిని క్రైస్తవులు అంటారు (అపొస్తలుల కార్యములు 11:26). రొట్టెను భుజించి మరియు ద్రాక్షారసమును త్రాగే హక్కు ఇతరులకు ఉందా?

*Didache*లోని వాక్యములు చెప్పినదేమనగా ప్రభువు సంఘపు చరిత్రలో బాప్తిస్మము పొంది నమ్మకముగా జీవించే వారు మాత్రమే ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటకు అనుమతించబడతారు.

> కానీ ప్రభువు నామములో బాప్తిస్మము పొందియున్నవారు తప్ప ఇతరులు ఎవరు మీ పవిత్రమైన మహా ప్రసాదమును భుజించుటకు లేదా త్రాగుటకు అనుమతించకుడి. దీనికి సంబంధించి ప్రభువు ఈలాగు చెప్పెను, "పవిత్రమైన దానిని కుక్కలకు పెట్టకుడి."[1]

> మరియు ప్రభువు దినమున మీరందరు కూడి రొట్టెను విరచి మరియు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి, మొదట మీ అతిక్రమములను ఒప్పుకొనుచు, మీ బలి పరిశుద్ధముగా ఉండనియ్యుడి. మరియు తన సహోదరులతో వివాదము కల్గియున్నవానిని, వారు సమాధానపడువరకు, మీ బలి మాలిన్యము కాకుండునట్లు అనుమతించకుడి, ఈ బలి ప్రభువు చెప్పిన బలి.[2]

క్రైస్తవులు రాత్రి భోజనమును భిన్నమతావలంబికులతో లేదా ధర్మవిరోధములతో కలిసి భుజించి తప్పుచేస్తున్నారని Tertullian వ్రాశాడు:

> వారందరు ఒకే రీతిగా ప్రవేశము కల్గియున్నారు, ఒకే రీతిగా వినుచున్నారు, ఒకేరీతిగా ప్రార్థించుచున్నారు – క్రైస్తవులు కానివారు కూడ, వారిలో అలాంటిది సంభవించిననూ, అలాగే ఒకేరీతిగా సమీపిస్తున్నారు. "పరిశుద్ధమైన దానిని వారు కుక్కలకు పెట్టుచున్నారు," వారు నిజమైన (నిశ్చయముగా ఉండుటకు) వారు కాకపోయినప్పటికి, "వారు ముత్యములను పందులకు పారవేయుచున్నారు."[3]

ఈ వాక్యములో, ప్రభువు రాత్రి భోజనపు "ముత్యములను" క్రైస్తవులు కానివారికి పెట్టకూడదని ఆయన నొక్కి చెప్పాడు.

ఒక మతశాఖ వారు 144,000 మంది మాత్రమే ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనే హక్కు ఉందని బోధిస్తున్నారు:

> ఈనాడు రొట్టె మరియు రస పాత్రలో పాలుపొందేవారందరు, ఎవరిని "నిబంధన రాజ్యమునకు" క్రీస్తు తెస్తాడో వారు కూడ సభ్యులై ఉంటారు.
>
> పాలుపొందేవారు ఎంతమంది? "కొద్దిమంది" మాత్రమే వారికి బహుమతిగా పరలోక రాజ్యమును పొందుతారు అని క్రీస్తు చెప్పాడు (లూకా 12:32). పూర్ణమైన సంఖ్య 144,000

అయి ఉండవచ్చును (ప్రకటన 14:1–3). ఆ గుంపు 33 C.E. లో యుక్తిపూర్వకముగా, ఎన్నిక చేయుట ప్రారంభించినది, దానిలో కొద్దిమంది మాత్రమే పాల్గొనుచున్నారు.[4]

దేవుని కృపలో లేనివారికి ప్రభువు రాత్రి భోజన సహవాసమును ఆపివేయాలని కొన్ని సంఘాలు బోధిస్తున్నాయి. వారు ప్రభువు రాత్రి భోజనము భుజిస్తే వారిమీదికి వారే శిక్షను తెచ్చుకుంటారని వారు విశ్వసిస్తారు. Martin Luther దీనిని బోధించాడు: "అలాంటి ఉద్దేశము నిజము ... [ప్రభువు రాత్రి భోజనములో] క్రీస్తు శరీరము ఉంటుంది దానిని పాపియైన వాడు తినుటవలన తనకు తాను నరకమును కలుగజేసుకొనుచున్నాడు."[5]

ఎవరు ప్రభువు రాత్రి భోజనమును గైకొనుటకు అర్హులో అనే ప్రశ్నకు చాలా లేఖనములు జవాబు చెప్పుటకు సహాయపడుతున్నాయి: అపొస్తలుల కార్యములు 2:41, 42; 20:7; 1 కొరింథీయులకు 5:1–11; మరియు 10:16, 17. జాగ్రత్తగా వీటిలో ప్రతీదానిని పరీక్షించుదాము.

### బాప్తిస్మము పొందినవారు (అపొస్తలుల కార్యములు 2:41, 42)

> కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును సహవాసమందును, రొట్టె విరుచుటయందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి (అపొస్తలుల కార్యములు 2:41, 42).

ఈ వాక్య భాగము ప్రకారము, బాప్తిస్మము పొందినవారు రొట్టె విరుచుటయందు ఎడతెగక ఉన్నారు. పేతురు బోధను గ్రహించి, పెంతెకొస్తు దినమున, బాప్తిస్మము పొంది, ప్రభువు సంఘముతో చేర్చబడినవారిలో ఈ మూడువేలమంది క్రైస్తవులున్నారు. రొట్టె విరుచుటతోపాటు, వారు అపొస్తలుల బోధ నేర్చుకొనుచు మరియు దాని ద్వారా జీవించుచు, క్రైస్తవ సహవాసము, మరియు ప్రార్థనలో పట్టుదలతో ఉండిరి.

### క్రైస్తవులు (అపొస్తలుల కార్యములు 20:7)

> ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడినప్పుడు, పౌలు మరునాడు వెళ్లనైయుండి, వారితో ప్రసంగించుచు అర్ధరాత్రివరకు విస్తరించి మాటలాడుచుండెను (అపొస్తలుల కార్యములు 20:7).

శిష్యులు, అనగా, క్రైస్తవులు (అపొస్తలుల కార్యములు 11:26) రొట్టెను విరుచుటకు కూడిరి అని లూకా వ్రాశాడు. మరల, అపొస్తలుల బోధ ప్రకారము క్రైస్తవులైనవారే ప్రభువు రాత్రి భోజనములో పాల్గొన్నారని బైబిల్ ఉదాహరణ తెలుపుతుంది.

### క్రైస్తవ జీవితమును జీవించేవారు (1 కొరింథీయులకు 5:1–11)

మొండిగా పాపపు జీవితాన్ని గడుపుతున్న క్రైస్తవులకు ప్రభువు రాత్రి భోజనము చేసే హక్కు లేదు. అయోగ్యముగా తన తండ్రి భార్యతో కలుసుకొనువాడిని సాతానునకు అప్పగించవలెనని పౌలు వ్రాసియున్నాడు (1 కొరింథీయులకు 5:1–8). క్రైస్తవులు అతనితో ఆత్మ సంబంధముగా కనీసం కలిసి తినుటకు తిరస్కరించుటకు ఇది అర్థమిస్తుంది

(1 కొరింథీయులకు 5:11). నిశ్చయముగా, ఇది ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుట అవుతుంది.

Werner Elert ఈ విషయమును గురించి ఈలాగు వ్రాశాడు,

> ఈ రిఫరెన్స్ ప్రభువు రాత్రి భోజనము కంటే మేలుగా ఉన్నది, అదే ఈ పత్రికలో చర్చించబడినది. ఇది ప్రత్యేకమైన అర్థము ఇవ్వకుంటే అది నిశ్చయముగా మినహాయింపు అయి ఉండదు.[6]

తర్వాత, ఈలాగు వ్రాశాడు,

> కొరింథులోని ఆ జారుని గురించి పౌలు ఏమి చెప్పెనో దానిని గ్రహించి సూచించిన ప్రకారము కొరింథీ మాత్రమే అతనితో సహవాసమును తిరస్కరించవలసియుండుట అసాధ్యము, మరియు ఏథెన్స్‌లో అతడు కన్పిస్తే అతనిమీద శ్రద్ధ వహించవలసిన అవసరము లేదు. ఒక ఆత్మతో కూడిన కొరింథీయులతో కలసి పౌలు అతనిని సాతానునకు పూర్తిగా అప్పగిస్తున్నాడు (1 కొరింథీయులకు 5:4 f.). ప్రారంభ క్రైస్తవులకు సాతాను రాజ్యము క్రీస్తు రాజ్యము[7] కంటె స్థానికముగా ఎక్కువగా ఆవృతము చేయబడలేదు.

పౌలు ఈ అయోగ్యుని గురించి ప్రత్యేకమైన సూచనలు చేశాడు:

> మీరు పులిపిండి లేనివారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసి పారవేయుడి. ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను గనుక పాతదైన పులిపిండితోనైనను దుర్మార్గతయు దుష్టత్వమునను పులిపిండితోనైనను కాకుండ, నిష్కాపట్యమును సత్యమునను పులియని రొట్టెతో పండుగ ఆచరింతము (1 కొరింథీయులకు 5:7, 8).

పాపియైన మనుష్యుడు, "పాత పులిపిండియై" ఉండెను. నమ్మకమైన క్రైస్తవులు అతనితో సహవాసము చేయకూడదు ఎందుకనగా, పాపియైనవాడుగా, అతడు క్రైస్తవ సమాజము మొత్తాన్ని చెడగొట్టును. పాతదైన పులిపిండిని, అయోగ్యమైన వానిని, తొలగించుట వలన. క్రైస్తవ సమాజము పులియకుండ ఉంటుంది. ఈ విధముగా, వారు విందును, ప్రభువు రాత్రి భోజనమును చెడ్డ వ్యక్తివలన మార్పు కలుగకుండ భుజించవచ్చును.

Gordon D. Fee ఈ విధముగా సూచించాడు,

> ఇది సరిగా సాధ్యమౌతుంది, ఎట్లైననూ, అనగా ఇంకనూ ఈ రిఫరెన్స్ పండుగ చేసుకొనుటను కూడ [1 కొరింథీయులకు 5:8] వారు ప్రభువు బల్లయొద్ద కూర్చొనుట ఉదహరింపబడిన సంగతి అవుతుంది. ఖచ్చితముగా చెప్పుటకు ఇతర మార్గములేదు, సహోదరుని బయటకు త్రోసివేయుట బల్లకు సూచింపబడిన సందర్భమైనప్పటికీ నిశ్చయముగా తగినట్లు చేయడమౌతుంది, ప్రధానముగా 11వ వచనపు ఆజ్ఞ వెలుగులో వారు అతనితో భుజించనూ కూడదు.[8]

### ఒక శరీరము యొక్క సభ్యులు (1 కొరింథీయులకు 10:16, 17)

> మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలు పుచ్చుకొనుట యేగదా? – మనము విరుచు రొట్టె తినుట క్రీస్తు శరీరములో పాలుపుచ్చుకొనుటయేగదా? మనమందరము ఆ యొకటే రొట్టెలో పాలుపుచ్చుకొనుచున్నాము; రొట్టె యొక్కటే గనుక

అనేకులమైన మనము ఒక్క శరీరమై యున్నాము (1 కొరింథీయులకు 10:16, 17).

పౌలు "ఒకే శరీరమని" వ్రాశాడు (రోమీయులకు 12:5; 1 కొరింథీయులకు 12:12, 13, 20; ఎఫెసీయులకు 4:4), అదే సంఘము (ఎఫెసీయులకు 1:22, 23; కొలొస్సయులకు 1:18, 24), క్రీస్తు శరీరము మరియు రక్తములో ప్రభువు రాత్రి భోజనముతో అన్యోన్యత కల్గియుంటుంది. ఎవరు ఆత్మీయముగా యేసు శరీరమును మరియు రక్తమును పంచుకుంటారో వారు ఒక శరీరములో ఉన్నారు. ప్రభువు రాత్రి భోజనమును భుజించేవారు ఆయన శరీరమైయుంటారు అని పౌలు సూచించాడు. ఒక శరీరమునకు వెలుపల ఉన్నవారు క్రీస్తుతో సహవాసము గలవారు కాదు, అందువలన వారికి ఆయన శరీరము మరియు రక్తములో అన్యోన్యతను పంచుకునే హక్కులేదు.

ఒకే శరీరము క్రీస్తునందున్న శరీరము (రోమీయులకు 12:5), దానిలోనికి విశ్వాసము మరియు బాప్తిస్మము ద్వారా ప్రవేశము కల్గుతుంది (రోమీయులకు 6:3; గలతీయులకు 3:26, 27). రాత్రి భోజనమును అప్పుడు విశ్వాసము ద్వారా క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారు పాలుపొందుటయై యుంటుంది.

ఒకడు హృదయ పూర్వకముగా నీతికి దాసుడైనాడని మరొకడు తెలుసుకోలేడు (రోమీయులకు 6:17, 18). దేవుడు మాత్రమే మానవ హృదయాలను ఎరిగినవాడు. ఇది సత్యమైనందున, ప్రభువు రాత్రి భోజనములో పాలుపొందుటకు ప్రతి వ్యక్తి తనకు తాను యోగ్యతను నిర్ధారించుకోవాలి. వాస్తవమేమనగా, ఒక వ్యక్తికి భుజించే హక్కు లేదనిగాని ఇతరులు ప్రభువు రాత్రి భోజనమును అతనినుండి ఆపే హక్కు ఉన్నదని దాని అర్థము కాదు. ప్రతి వ్యక్తి తనను తాను పరీక్షించుకోవాలి మరియు ఈ విషయముపై ఆధారపడి యేసు జ్ఞాపకార్థపు భోజనమును పంచుకోవాలి (1 కొరింథీయులకు 11:28).

ఏ క్రైస్తవుని సహవాసమునుండి సంఘము ఆపివేసిందో ఈ సిద్ధాంతము ఆ వ్యక్తికి మినహాయించబడుతుంది. అలాంటి వ్యక్తితో క్రైస్తవులు భుజించకూడదు (1 కొరింథీయులకు 5:7, 11).

ఎవరు ప్రభువు రాత్రి భోజనమును పొందే హక్కు కల్గియున్నారో వారు క్రీస్తు యొక్క ఒకే శరీరములోని సభ్యులైయుంటారని ప్రభువుబల్లను నిర్వహించేవారు బాగుగా వివరించాలి (1 కొరింథీయులకు 10:16, 17) ఎందుకనగా, వారు శరీరములోనికి బాప్తిస్మము పొందియున్నారు (1 కొరింథీయులకు 12:13).

## సారాంశము

కొన్ని సంఘాలు "కొందరికి పరిమితము చేయబడిన భోజనమందు" విశ్వసిస్తారు – ఎవరు సంఘ సభ్యత్వము కలిగియుంటారో మరియు ఎవరు మంచిగా ఉంటారో వారిని మాత్రమే ప్రభువు రాత్రి భోజనమునకు అనుమతించే ఆచారమును విశ్వసిస్తారు. కొన్ని సంఘాలు స్థానిక సంఘ సభ్యులను మాత్రమే ప్రభువు రాత్రి భోజనములో పాల్గొననిస్తారు.

మరికొందరు "బహిరంగ ప్రభువు బల్లను" బోధించి ఆచరిస్తారు – వచ్చిన వారందరికి సంస్కారమును అందిస్తారు. దీనిని ఆచరిస్తున్నప్పుడు, ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనాలో లేదో ఎవరికి వారు నిర్ణయించుకోవాలి. ఎవరు ఈ విశ్వాసపు తెగలో ఉన్నారో, వారికి క్రీస్తు శరీరంలో సభ్యులైనవారు మాత్రమే భుజించే హక్కు కలిగియున్నారని వారికి బోధించాలి.

పిల్లలు మరియు బాప్తిస్మము పొందని వయోజనులు భోజనములో పాల్గొనకూడదు.

విధేయులైన దేవుని పిల్లలై క్రీస్తు శరీరములో, ఆయన సంఘములో ఉన్నవారు ప్రభువు బల్లకు హక్కుదారులై ఉంటారు. వారు పాపముల క్షమాపణకొరకు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందినవారైయుంటారు. బాప్తిస్మము పొందని వారికి ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనే హక్కు లేదు. వారు దీనిలో పాల్గొనునట్లు ప్రోత్సాహపరచకూడదు, కాని దానిలో పాల్గొనుటకు ఏమి చేయవలసియున్నదో దానిని వారికి బోధించాలి. సంఘమునుండి విరమించుకున్నవారిని తప్ప, తినాలని కోరేవారిని ఎవరినైనా ఆపుటకు మనకు అధికారము ఇవ్వబడలేదు.

---

సూచనలు

[1]*Didache* 9.5. [2]Ibid., 14.1-3. [3]Tertullian *On Prescription Against Heretics* 41. [4]*Reasoning from the Scriptures* (Brooklyn, N.Y.: Watchtower Bible Tract and Tract Society of New York, 1989), 267-68. [5]Ronald Stewart Wallace, "Lord's Supper," *The International Standard Bible Encyclopedia,* ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:168. [6]Werner Elert, *Eucharist and Church Fellowship in the First Four Centuries,* trans. N. E. Nagel (St. Louis: Concordia Publishing House, 1966), 84. [7]Ibid., 126. [8]Gordon D. Fee, *The First Epistle to the Corinthians,* The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 218.

---

## హెబ్రీయులకు 13:10లో బలిపీఠము సంబంధమైన దానిని "తినుటకు అధికారము లేదు"

హెబ్రీయులకు 13:10 తెలియజేస్తుంది, "మనకొక బలిపీఠమున్నది; దాని సంబంధమైన వాటిని తినుటకు గుడారములో సేవచేయువారికి అధికారములేదు" – కాని బలిపీఠము అంటే ఏమిటి? అది యేసు, ఆయన బలి, లేదా ప్రభువు రాత్రి భోజనమా?

హెబ్రీయులకు 13:10 "పూజ లేదా ఆరాధనతో సంబంధము కల్గియుండగా, ఆధునిక పండితులు బలిపీఠము," "క్రీస్తు సిలువమీద అర్పించబడినది లేదా తన్నుతాను బలిగా అర్పించుకొనిన క్రీస్తు ద్వార దేవునికి ప్రార్థనయై యుండవచ్చును."[1]

మోషే ధర్మశాస్త్రముక్రింద, యాజకులు మాత్రమే, వారి కుటుంబ సభ్యులతో మరియు బానిసలతో కలిసి బలిపీఠము మీద ఉంచబడిన బలి అర్పణను తినే అధికారము కల్గియున్నారు (లేవీయకాండము 7:29–36; 22:10–16). ఇతరులు బలి అర్పణలను తినుటకు అనుమతించబడేవారు కాదు (లేదా వారు అర్హులు కారు). చురుకుగా యూదులు యాజకులవలె సేవ చేయుచున్నవారు తినకూడని "బలిపీఠ" సంబంధమైనదానిని క్రైస్తవులు తినవచ్చును. క్రైస్తవులు – క్రొత్త నిబంధన యాజకులు (1 పేతురు 2:9) – క్రీస్తు బలి సంబంధమైనదానిని తినుటకు మరియు ఆయన రక్తమువలన కొనబడిన దీవెనల ఉపకారము పొందుటకు అధికారము కల్గియున్నారు. క్రీస్తును బాప్తిస్మము ద్వారా ధరించుకొనినవారు క్రీస్తును ఆయన దీవెనలలో పాలుపొందేవారవుతారు (ఎఫెసీయులకు 3:6; హెబ్రీయులకు 3:14 చూడు). క్రీస్తును తిరస్కరించువారు తమంతటతామే ఆయన రక్షణ దీవెనను అలాగే ఆయన భోజనమును కాదనుచున్నారు.

ఎవరైనా సిలువ ద్వారా యేసునొద్దకు వచ్చుటకు ఇష్టపడుతారో అలా చేయుటకు

అధికారము కల్గియుంటారు. దాహముగొన్నవారెవరైనా జీవపు ఊటయొద్దకు వచ్చే అధికారము గలదు (ప్రకటన 21:6; 22:17). ఎవరైనా విశ్వాసము, పశ్చాత్తాపము మరియు విధేయతతో వచ్చేవారు రక్షణ దీవెనకు పాలిభాగస్తులౌతారు. "తండ్రి నాకు అనుగ్రహించినవారందరును నా యొద్దకు వత్తురు; నాయొద్దకు వచ్చువానిని నేనెంత మాత్రమును బయటికి త్రోసివేయను" అని యేసు వాగ్దానము చేశాడు (యోహాను 6:37).

---

సూచన

[1]Paul Ellingworth and Eugene Albert Nida, *A Translator's Handbook on the Letter to the Hebrews* (New York: United Bible Societies, 1983), 327. "ప్రభువు రాత్రి భోజనమునకు మరియు ఈ వాక్యమునకు ఏమి సంబంధము కలదని," F. F. Bruce అడిగి, "నేరుగా ఏ సంబంధం లేదని" జవాబిచ్చాడు (F. F. Bruce, *The Epistle to the Hebrews* [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964], 401).